క్లుప్తంగా

సీడీపీఓకు వినతి



వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సీడీపీఓ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. నెలనెలా కేంద్రాల అద్దెలు, వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అద్దంకి నర్సింహ, కె.విజయలక్ష్మి, పాదూరి లక్ష్మి, ముంతాజ్, ఫరీదాబేగం, భారతి, పద్మ, రేణుక పాల్గొన్నారు.

రైతులకు క్రెడిట్ కార్డులు

కట్టంగూర్ : రైతులు రైతు సాతి క్రెడిట్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అయిటిపాముల గ్రామ రైతువేదికలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన పంట రుణ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎకరం నుంచి 5 ఎకరాల లోపు ఉన్న రైతులు క్రెడిట్‌కార్డు ద్వారా రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు తాకట్టు లేని పంట రుణాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ రవి, సిబ్బంది, ఏఈఓలు ఉన్నారు.

ఆడబిడ్డ వివాహానికి చేయూత

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన నిరుపేద వీరమళ్ల శేషయ్య కుమార్తె అపర్ణ వివాహం సందర్భంగా గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన ఇరవై ఐదు వేల రూపాయలు శుక్రవారం ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరేష్‌గౌడ్, రాచమల్ల వెంకటేష్, బోయ స్వామి, వేముల లింగయ్య, పాకాల బాలరాజు పాల్గొన్నారు.

మోదీ పథకాలను ప్రజలకు వివరించాలి

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం గత 9 సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, వీటిని ప్రజలకు అవగాహన కల్పిస్తే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఐతరాజు సిద్దు, పజ్జూరి వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కొత్త లింగస్వామి, సాగర్, వెంకట్‌రెడ్డి, పానగంటి మహేష్‌గౌడ్, దుబ్బాక సాయి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఆర్థికసాయం అందించాలి

చిట్యాల : కల్లు గీత కార్మికులను లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి ఎంపిక చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుల్ల అచ్చాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శుక్రవారం జరిగిన చిట్యాల మండల కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకుగాను దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. ఉడుగు సత్తయ్య, గుణగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, నాగయ్య, వెంకన్న, యాదయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

ఈద్గా మినార్ నిర్మాణానికి ఎంపీ కోమటిరెడ్డి విరాళం



విరాళం అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఈద్గా మినార్ నిర్మాణానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని శుక్రవారం ఆ మసీద్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధికి అవసరమైన ఎంపీ ల్యాండ్స్ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

'బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు'

నకిరేకల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ ప్రగతి పేరుతో ఉత్సవాలు జరుపుకోవడం ప్రచార ఆర్భాటం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ విమర్శించారు. నకిరేకల్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నకిరేకల్‌లోని తాటికల్ రోడ్డు, తిప్పర్తి, కడపర్తి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోకి బస్సులు రాక నిరుపయోగంగా మారిందన్నారు. నకిరేకల్ ప్రజలకు నేటికీ మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదన్నారు.

గతుకుల రోడ్లకు మోక్షం !

- గట్టుప్పల మండలంలో పలు గ్రామాల రోడ్లకు నిధులు మంజూరు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు
- తీరనున్న వాహనదారుల ఇబ్బందులు



తేరట్‌పల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల (ఫైల్)



తేరట్‌పల్లి - నామాపురం రోడ్డు

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండలం ఏర్పాటైన తర్వాత ఇన్నాళ్లకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లకు మహర్దశ వచ్చింది. ఏళ్లుగా రోడ్లకు మరమ్మతులు లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. పది నిమిషాల్లో గమ్యం చేరాల్సిన ప్రయాణానికి గతుకుల రోడ్ల కారణంగా గంటల తరబడి ప్రయాణించాల్సి వస్తోంది. రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులకు అనేక పర్యాయాలు వినతులు ఇచ్చారు. దాంతోపాటు మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుచేసే దిశగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు మొదలుకానున్నాయని అధికారులు చెబుతున్నారు. రోడ్ల మరమ్మతులు పూర్తయితే వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

రూ.3.18 కోట్లు మంజూరు

గట్టుప్పల మండల పరిధిలోని తేరట్‌పల్లి నుంచి నామాపురం వరకు (ఎంఆర్ఆర్ నిధులు) రూ.48 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణ, కమ్మగూడెం నుంచి శేరిగూడెం వరకు రూ.68 లక్షలతో(ఎఫ్‌డీఆర్ నిధులు) బీటీ రోడ్డు పునరుద్ధరణ, శేరిగూడెం నుంచి మద్దివారిగూడెం మధ్యలో రూ.34 లక్షల వ్యయంతో కల్వర్టు పనులు, కొండాపురం నుంచి కొంపెల్లి వరకు కోటి 68 లక్షల రూపాయలతో బీటీ పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఇవేకాకుండా గట్టుప్పల మండల కేంద్రం నుంచి ధర్మతండా వరకు బీటీ రోడ్డుకు 1.5 కిలోమీటర్ల మేర ట్రైబల్ డిపార్ట్‌మెంట్ నుంచి కోటి రూపాయలు మంజూరయ్యాయి. ఆన్‌లైన్ టెండర్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

పది నిమిషాల ప్రయాణానికి అరగంట సమయం

తేరట్‌పల్లి నుంచి నామాపురం మీదుగా మర్రిగూడెం చేరుకునేందుకు రోడ్డు సరిగ్గా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. శేరిగూడెం గ్రామ ప్రజలకు ఏ చిన్న అవసరం వచ్చినా గట్టుప్పల మండలానికి రావాల్సిందే. కమ్మగూడెం–శేరిగూడెం గ్రామాల మధ్య రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో 10 నిమిషాల సమయానికి అర గంటకు పైగా సమయం వెచ్చించి మండల కేంద్రానికి ప్రయాణించాల్సి వస్తుంది. గట్టుప్పల మండల పరిధిలోని ఆయా గ్రామాల బీటీ రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం



తేరట్‌పల్లి నుంచి నామాపురం వరకు రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిధులు మంజూరు చేయించడం అభినందనీయం. ఏళ్లుగా రోడ్డు సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. ఇక సమస్య తీరనుంది. రోడ్డు పూర్తయితే మా గ్రామ ప్రజలకు తిప్పలు తప్పుతాయి.

– వీరమళ్ల శ్రీశైలం, సర్పంచ్ తేరట్‌పల్లి

పనులు త్వరగా మొదలు పెట్టాలి



కమ్మగూడెం నుంచి శేరిగూడెం వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో సంతోషంగా ఉన్నాం. రోడ్డు పూర్తయితే వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. మా ఊరి నుంచి కమ్మంగూడెం వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో సమయం వృథా అయ్యేది. పనులు త్వరగా మొదలు పెట్టాలి. –పంకెర్ల పద్మ, సర్పంచ్, శేరిగూడెం

పల్లెల అభివృద్ధే లక్ష్యం



పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పుడే ఆ పల్లె ఆర్థికంగా బలోపేతం అవుతుంది. ఉప ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నాం. నియోజకవర్గంలో ఏ సమస్య లేకుండా చేయాలన్నదే నా అభిమతం.

– కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే

పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట



కేతేపల్లి : కొప్పోలులో హెల్త్ సబ్‌సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : పేదల ఆరోగ్య పరిరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో వైద్య సేవలు విస్తృతమై గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం చేరువయిందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చింతమళ్ల అశ్వినిరాజు, మాజీ సర్పంచ్ కల్లు భిక్షంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బంటు మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్‌లో వివిధ పార్టీలకు చెందిన వారు శుక్రవారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వడ్డె గణేశ్, చింత తేజ, బంటు వెంకటేష్, రాకేష్‌రెడ్డి, నాగరాజు, వడ్డె ప్రసాద్, శివ, బంటు వెంకటేష్, వడ్డె నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, గోలి వేణుమాధవరెడ్డి, మహేందర్, జి.సత్యనారాయణగౌడ్, సతీష్, కొమ్ము ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చిట్యాల : మున్సిపాలిటీలోని ఐదో వార్డులో గుండెబోయిన మల్లయ్య జ్ఞాపకార్థం చిట్యాల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ వాటర్‌ప్లాంట్ ద్వారా నాలుగు, ఐదో వార్డు ప్రజలకు ఐదు రూపాయలకే ఇరవై లీటర్ల నీటిని అందించనున్నట్లు వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు తెలపారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన సత్తయ్య ధనమ్మ, గుండెబోయిన శ్రీను, ఏళ్ళ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడి తొలగింపు సరికాదు'

మర్రిగూడ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడి పదవీ కాలం ముగియకుండానే తొలగించి నూతన అధ్యక్షుడిని నియమించడం సరికాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన సిరిపంగి శ్రీనును తొలగించి మరొకరిని ఎందుకు నియమించారని ప్రశ్నించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, సుధాకర్‌రావు, జంగయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

రాచకాల్వలో గుర్రపు డెక్క తొలగింపు



గుర్రపు డెక్కను తొలగిస్తున్న రైతులు

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వ హెడ్‌రెగ్యూలేటర్ వద్ద, మూసీనదిపై నిర్మించిన ఆనకట్ట వద్ద మండలంలోని తిరుమలరాయునిగూడెం గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకుడు చామల వెంకటరమణారెడ్డి నేతృత్వంలో శ్రమదానం చేశారు. శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చేందుకు రామన్నపేట మండలం పల్లివాడ వద్ద మూసీనదిపై ఆనకట్ట నిర్మించడంతో పాటు శాలిగౌరారం ప్రాజెక్టులోకి సాగునీరు వచ్చేందుకు హెడ్‌రెగ్యూలేటర్‌ను కూడా నిర్మించారు. హెడ్ రెగ్యూలేటర్ నుంచి సుమారు 30 కిలోమీటర్లు రాచకాల్వ నిర్మించారు. ఈ రాచకాల్వకు రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాలకు చెందిన పలు చెరువులు, కుంటలు అనుసంధానమై ఉన్నాయి. ప్రస్తుతం మూసీనదిలో వరదనీరు ప్రవహిస్తుండడంతో శాలిగౌరారం ప్రాజెక్టులోకి హెడ్‌రెగ్యూలేటర్ ద్వారా వరదనీటిని మళ్లించారు. పల్లివాడ వద్ద రాచకాల్వ హెడ్‌రెగ్యూలేటర్ వద్ద గుర్రపు డెక్క పేరుకుపోయి వరదనీటికి అడ్డుగా నిలువడంతో రైతులు శ్రమదానం చేసి గుర్రపుడెక్కను తొలగించి రాచకాల్వలో వరదనీరు వచ్చేలా పాటుపడ్డారు. ఈ కార్యక్రమంలో పెంబెల్ల శ్రీను, జమ్ము సైదులు, సతీష్, నర్సింహ, కూరం వెంకన్న, తరాల సైదులు, కదారి వినోద్, చీమల సతీష్, కల్లూరి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేకల అపహరణ

చిట్యాల : మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో జీవాల మందలోని ఓ మేకపోతును దొంగలు చోరీ చేశారు. వివరాలు.. తాళ్ళవెల్లెంల గ్రామానికి చెందిన దోసపాటి శేఖర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన తన దొడ్డిలో ప్రతిరోజూ మేకల మందను ఉంచుతున్నాడు. మందలోని ఓ మేకపోతును గురువారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. దీంతో శుక్రవారం బాధితుడు చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా చిట్యాలలోని రెముడాల ఆనంద్‌కు చెందిన మేకల దొడ్డిలోని రెండు మేకలను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యం హైవేపై గల సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది.

కొనసాగుతున్న దీక్షలు



దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : ఫార్మా కంపెనీ అనుమతులు రద్దుచేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 57వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57 రోజులుగా గ్రామ ప్రజలు ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. కమిటీ సభ్యులు నందిపాటి వెంకన్న, బూజునూరి అంతిరెడ్డి, చేపూరి యాదయ్య, అంజయ్య, రాములు, చింటీభాయ్, లింగస్వామి పాల్గొన్నారు.

సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

మర్రిగూడ : వానాకాలం వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పూర్తి సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను అందిస్తున్నట్లు ఏఓ ఆవుల స్పందన శుక్రవారం తెలిపారు. మండలానికి 12.25 క్వింటాళ్లు (49 బ్యాగులు) అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ జీరాక్స్‌లతో ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా వేరుశనగ విత్తనాల కోసం వచ్చిన రైతులకు పంపిణీ చేశారు. ఏఈఓలు శ్రీలత, సంతోష, ఉమా, రైతులు చిట్యాల యాదగిరిరెడ్డి, రంగారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.



విత్తనాలు అందజేస్తున్న ఏఈఓలు

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ సైదులు

నార్కట్‌పల్లి : ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే మీ సేవ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పులి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి దరఖాస్తుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునేవారి వద్ద మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అధిక డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, నిబంధనల ప్రకారం డబ్బులు తీసుకోవాలన్నారు.

సంస్మరణ సభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దుర్గం సైదులు

కేతేపల్లి : ఎంవీ ప్రసాద్, వసంతక్కల 18 వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న సంస్మరణ సభలను విజయవంతం చేయాలని రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బొప్పారం గ్రామంలో సంస్మరణ సభల పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భారత విప్లవోద్యమంలో అమరులైన ఎంవీ ప్రసాద్, వసంత సంస్మరణ సభలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 18 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) రామచంద్రన్ పార్టీ మండల కార్యదర్శి దుర్గం ప్రసాద్, దుర్గం నగేష్ పాల్గొన్నారు.

హరగోపాల్‌పై కేసును ఉపసంహరించుకోవాలి

నల్లగొండ టౌన్ : ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు ప్రజాసంఘాల నాయకులపై పోలీసులు పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో ప్రజాస్వామ్యవాదులపై, మేధావులపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రగతి



నకిరేకల్ : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చండూరులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పల్లె రవికుమార్

- నల్లగొండ, నకిరేకల్, చిట్యాల, చండూరు మున్సిపాలిటీల్లో పట్టణ ప్రగతి దినోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నకిరేకల్ : సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రతి గ్రామం, ప్రతి పట్టణం ప్రగతి పథంలో పరిగెడుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పట్టణంలోని మెయిన్ సెంటర్ నుంచి బతుకమ్మలు, బోనాలతో మహిళలు మార్కెట్ ఆవరణకు చేరుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గెలిచిన నాటి నుంచి రూ.90కోట్లతో నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేశానన్నారు. రూ.32 కోట్లతో 100 పడకల ఆస్పత్రి పనులు పూర్తికావొస్తున్నాయన్నారు. మార్కెట్ పక్కన ఉన్న కాలంవారి కుంటను మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. నకిరేకల్‌లో రూ.26 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునిల్, పల్లె విజయ్, చౌగోని అఖిల, రాములమ్మ, సైదులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందజేత

నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పలువురు రైతులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు వినియోగించిన కనుకుంట్ల కోకిల, యానాల భాగ్యలక్ష్మి, కందగట్ల శ్వేత, కందాళ స్వప్న, కందిమళ్ళ స్వరూప, అబ్బగోని రామేశ్వరి, బొల్లం మంజులకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. స్వచ్ఛత ఉద్యమంలో పనిచేస్తున్న కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డికి స్వచ్ఛ ప్రచారకుడిగా నియామక పత్రం అందజేశారు.



నకిరేకల్‌లో సమావేశానికి హాజరైన ప్రజలు

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

చిట్యాల: నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీలో ముప్పయి తొమ్మిది కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. అంతకుముందు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

చండూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

చండూరు : భవిష్యత్ తరాలకు ఉపయోగపడేవిధంగా చండూరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిదేళ్ల కాలంలో పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ నల్ల ద్వారా రక్షిత మంచినీరు, పట్టణ ప్రకృతి వనం, వైకుంఠధామాలు, చెత్త డంపింగ్ కేంద్రాలు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అంతకుముందు మహిళలకు జిల్లా పరిషత్ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత, కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, మంచుకొండ కీర్తి సంజయ్, అనంత మంగమ్మ, కొన్‌రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, రాధిక శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



చిట్యాలలో..



జెండాకు అభివాదం చేస్తున్న నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు

మున్సిపాలిటీలో జాతీయ జెండా ఎగురవేత

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజా అలీ, శంకర్, శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని పలువురు రౌడీ షీటర్లకు శుక్రవారం ఎస్ఐ ఎస్.ధర్మా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మండలంలోని పాత నేరస్తులందరికీ కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు.

ఒంటిపూట బడులు నిర్వహించాలి

నల్లగొండ : అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాతావరణం చల్లబడే వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, కార్యదర్శి కాలం నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఎండలు తగ్గకపోవడంవల్ల విద్యార్థులు పాఠశాలల్లో ఉండలేకపోతున్నారని అన్నారు.

నేడు గిరిజన ఉత్సవం



సామగ్రి అందిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు

మర్రిగూడ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండలంలోని రాజాపేటతండా, వెంకెపల్లి తండాల్లో గిరిజన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 18న మంచినీళ్ల పండుగ నిర్వహించనున్నామని, సంబంధిత మెటీరియల్ కార్యదర్శులకు పంపిణీ చేశామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఝాన్సీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

టీడీపీ సాంస్కృతిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూరం లింగయ్య

శాలిగౌరారం : మండలంలోని తిరుమలరాయునిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా నాయకుడు కూరం లింగయ్య ఆ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

మంత్రికి వినతి

మర్రిగూడ : మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డిని మర్రిగూడ బీఆర్ఎస్ నాయకులు కలిసి విన్నవించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, చెరుకు లింగంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్‌లు పాల్గొన్నారు.